




అభివృద్ధి పనులు ప్రారంభం



ప్రజాశక్తి - పొదలకూరు :మండలంలో బుధవారం రాత్రి పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మండలంలో పర్యటించిన ఆయన గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిపారు. తొలుత ఆయన ప్రభగిరి పట్నం పంచాయతీ పరిధిలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన థర్డ్ ఫేజ్ కింద 10.80 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పొదలకూరు- సంగం రోడ్డుకు శంకుస్థాపన చేశారు. 3.60 కోట్ల రూపాయలతో నిర్మించనున్న పెద్దవాగు వంతెన కు శంకుస్థాపన చేశారు. అనంతరం నేదురుపల్లి గ్రామపంచాయతీలో రూ. 67 లక్షలతో ఎస్సీ కాలనీలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం చేశారు. జెడ్‌పిటిసి తెనాలి నిర్మల, వైసిపి నాయకులు జి.గోపాల్ రెడ్డి, పి. రమణారెడ్డి, బి. సురేష్ కుమార్ రెడ్డి, వాకాటి శ్రీనివాసులు రెడ్డి, ఎ. శేఖర్ చంద్రశేఖర్ రెడ్డి.బి. నరసింహులు నాయుడు, సోమా భాస్కర్,ఉడతా రమేష్, పి. పెంచల ప్రసాద్ ఉన్నారు.

వైసిపికి 'వేమిరెడ్డి' గుడ్ బై..!

జిల్లాలో
వైసిపికి భారీ షాక్ తగిలింది...
రాజ్యసభ సభ్యత్వం, వైసిపి జిల్లా అధ్యక్ష పదవులకు, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజీనామా చేశారు. బుధవారం మధ్యాహ్నం నెల్లూరు నగరంలోని ఆయన నివాసంలో తాను వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం, జిల్లా అధ్యక్షత పదవి, రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజీనామా లేఖను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి పంపారు. తన రాజీనామాను తక్షణం అమోదించాలని కోరారు. టిడిపిలో చేరడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. చంద్రబాబు నాయుడు సమక్షంలో నెల్లూరులోనే పార్టీలో చేరాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన సమయం అనుకూలంగా ఈ వారంలో పార్టీలో చేరే అవకాశాలున్నాయి..

- ఎంపి, పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా
- టిటిడి పదవులకు ప్రశాంతిరెడ్డి కూడా ..
- చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరికక సన్నాహాలు
- అభిమానులు, టిడిపి నేతలతో కోలాహలం



వైసిపికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటిస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపిలో రాజకీయ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. నెల్లూరు నగరంలోని వైసిపి అభ్యర్థి ఎంపిక విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానగా మారింది. ఈ పరిణామాలతో ఆపార్టీ జిల్లా అధ్యక్షులే పార్టీకి వీడి వెళ్లిపోయారు. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఇష్టం లేకపోయినా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాలతో నెల్లూరు ఎంపిగా పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. గత రెండు నెలల నుంచి తానే వైసిపి ఎంపి అభ్యర్థినని ప్రచారం నిర్వహిస్తున్నారు. నెల్లూరు నగరంలో మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్‌యాదవ్, ఆయన మధ్య చెలరేగిన చిన్న వివాదం పెను తుపాన్‌గా మారింది. నెల్లూరు నగర అభ్యర్థి ఎంపిక విషయంలో తనకు కనీసం సమాచారం ఇవ్వకపోవడంతో మనస్తాపం చెందిన ఆయన కొద్ది రోజులుగా వైసిపి నేతలకు దూరంగాఉన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీ నేతలకు గత కొంత కాలంగా దూరంగా ఉన్నారు. వైసిపి అధిష్టానం, ముఖ్యమంత్రి ఆయనను సముదాయించే పనిచేయలేదని తెలుస్తోంది. ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాత్రమే ఆయనతో చర్చలు జరిపారు. వైసిపి పెద్దలు ఆయనను పెద్దగా పట్టించుకోలేదని తెలుస్తోంది. వివాదం మరింత ముదరడంతో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన అనుచరులతో మాట్లాడి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసిపిలో కొనసాగకూడదని నిర్ణయం తీసుకున్నారు. అందుకు అనుగుణంగానే ఆయన బుధవారం వైసిపికి రాజీనామా చేశారు. ఆయన సతీమణి టిటిడిలో కీలక పదవీ బాధ్యతలు నిర్వహిస్తున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తన పదవులకు రాజీనామా చేశారు. వైసిపి జిల్లా కోశాధికారి పదవికి కాటంరెడ్డి రవీంద్రరెడ్డి రాజీనామా చేశారు. నెల్లూరు కార్పొరేషన్ వైఎస్ చైర్మన్ పి.రూప్‌కుమార్‌యాదవ్, ఉదయగిరి ప్రాంతానికి చెందిన చేజర్ల సుబ్బారెడ్డితోపాటు అనేక మంది కార్పొరేటర్లు, వైసిపి ముఖ్యనేతలు ఆపార్టీకి రాజీనామా చేసి టిడిపిలో చేరడానికి సన్నాహాలు సాగుతున్నాయి..రాజీనామా చేసిన విషయం తెలిసిన వెంటనే ఆయన అభిమానులు, టిడిపి నేతలు, కార్యకర్తలు మాగుంట లేవుట్‌లోని విపిఆర్ నివాసానికి క్యూ కట్టారు. ఆయనను ఆహ్వానించారు.



మాగుంట లేవుట్‌లో విపిఆర్ నివాసం వద్ద నేతలు, కార్యకర్తల కోలహలం

బాబు సమక్షంలో టిడిపిలోకి..!

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి టిడిపిలో చేరడానికి సన్నాహాలు సాగుతున్నాయి. ఇప్పటికే ఆయన అనుచరులు, అభిమానులతో చర్చించిన టిడిపిలోకి వెళ్లడానికి నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా జిల్లా వ్యాపితంగా ఆయనతోపాటు ఎవరు టిడిపిలోకి వస్తారో జాబితా సిద్ధం చేశారు. పెద్దఎత్తున ఆయన వెంట నడవడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. నెల్లూరులో భారీ సభ ఏర్పాటు చేసి, తన అనుచరులతో చేరాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. చంద్రబాబు సమయం ఉంటే నెల్లూరులో లేదంటే ఇక్కడ నుంచి భారీగా తరలివెళ్లి అమరావతిలో టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు.

కిక్కిరిసిన విపిఆర్ నివాసం..!

వైసిపికి రాజీనామా చేసిన వెంటనే మధ్యాహ్నం 2.30 గంటల నుంచి మాగుంట లేవుట్‌లోని ఆయన నివాసం కోలాహలంగా మారింది. నెల్లూరు రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన సోదరులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పుష్పగుచ్ఛాలిచ్చి అభినందించారు. టిడిపిలోకి రావాలని ఆహ్వానించారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆయనకు ఒక ప్రకటనలో సాధర స్వాగతం పలికారు. టిడిపి ఆహ్వానిస్తుందన్నారు టిడిపి నేత కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి విపిఆర్‌ను కలిశారు. నెల్లూరు నగరం నుంచి పెద్ద ఎత్తున వైసిపి నేతలు, కార్యకర్తలు కలిసి వచ్చి మద్దతు పలికారు. ఆయన వెంట నడుస్తామని ప్రకటించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, ఆయన అనుచరులు పెద్దఎత్తున తరలొచ్చారు. నగరంతోపాటు, జిల్లా వ్యాపితంగా భారీ స్థాయిలో ఆయన వెంట టిడిపిలో చేరడానికి సిద్ధమవుతున్నారు.



వేమిరెడ్డిని అభినందిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

రైతు మృతిపై దిగ్భ్రాంతి

సిపిఎం, ఎపి రైతు సంఘం ఖండన



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి పంజాబ్, హర్యానా సరిహద్దుల్లో బుధవారం పోలీసులు రైతులపై జరిపిన టియర్ గ్యాస్ సెల్స్ ప్రయోగించడంపై రైతు మృతి చెందారు. రైతు మృతిపై సిపిఎం, ఎపి రైతు సంఘం నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటలకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని కోరుతూ ఢిల్లీలో శాంతి యుతంగా నిర్వహిస్తున్న ప్రదర్శనపై హర్యానా రాష్ట్రం కనూరు సరిహద్దులో పోలీసులు సాగించిన దుర్మార్గమైన దాడిలో శుభకరణ్ సింగ్ (24) రైతు ఉద్యమ కారుడు తీవ్రమైన గాయాలపాలై మృతిచెందాడు. రైతు ఉద్యమం పట్ల బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న దుర్మార్గమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. రైతుల ఉద్యమం పట్ల బిజెపి ప్రభుత్వ నిరంకుశ తత్వాన్ని సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టివివి ప్రసాద్, కటారి అజయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు ఓ సంయుక్త ప్రకటనలో ఖండించారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ దౌర్జన్యాన్ని నిరసించవలసినదిగా జిల్లా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

ఫిర్యాదులకు పరిష్కారం : కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు :ఓటర్ల జాబితాకు సంబంధించి ఫిర్యాదులను ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబరులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఫామ్స్ అన్ని జాగ్రత్తగా నిబంధనల ప్రకారం పరిష్కరిస్తున్నారన్నారు. సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సూచించిన ఓటరు జాబితాలోని అభ్యంతరాలను వెంటనే పరిష్కరించి వారికి తెలియజేస్తున్నామన్నారు.ఇప్పటివరకు జిల్లాలో 19,18,315 మంది ఓటర్లుగా నమోదయి ఉన్నారన్నారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల పరిధిలోని 2317 పోలింగ్ కేంద్రాల్లో పూర్తిస్థాయిలో బి ఎల్ వోలు, సూపర్వైజర్‌లను నియమించామన్నారు.1662 ఫామ్ 6లు, 1748 ఫామ్-7లు, 423 ఫామ్ 8 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని సకాలంలో పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలన్నీ బూత్ లెవెల్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వైసిపికి చెందిన మురళీధర్ రెడ్డి, సి నారాయణ, టిడిపికి చెందిన పి హరికష్ణ, రసూల్, కాంగ్రెస్ పార్టీకి చెందిన బాల సుధాకర్, పలు పార్టీలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.

'రాజాధాని ఫైల్స్' సినిమా బాగుంది..

ఇంటూరి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-కందుకూరు : అమరావతి రైతుల త్యాగాలు, కష్టాలపై తీసిన రాజధాని ఫైల్స్ సినిమాను కందుకూరులోని యువరాజ్ థియేటర్ లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం వీక్షించారు. విరామ సమయంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజధాని అమరావతి కోసం 35 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చిన రైతుల త్యాగాలను కళ్లకు కట్టినట్లు సినిమాలు చూపించారని ప్రశంసించారు. ఎన్నికలకు ముందు అసెంబ్లీ సాక్షిగా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిన జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి అయ్యాక రైతులపై పగబట్టారని విమర్శించారు. అమరావతి విషయంలో నిజానిజాలను ప్రజలు తెలుసుకునేలా యువరాజ్ థియేటర్లో ఈరోజు మొత్తం అన్ని షోలను ఉచితంగా ప్రదర్శిస్తున్నామని, ప్రజలు సినిమాను చూసి రైతులకు సంఘీభావం తెలపాలని నాగేశ్వరరావు కోరారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షుడు నార్నే రోశయ్య ఉన్నారు.



'ఇంటూరి' ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో పసుపు జెండా గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం సాగిస్తుమని కందుకకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం 27వ వార్డు తూర్పువడ్డెపాలెం, ప్రభుత్వ ఏరియా వైద్యశాల వెనుక వైపు ప్రాంతాలలో నిర్వహించి కరపత్రాలు నాగేశ్వరరావు, పార్టీ నాయకులు పంచారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, వార్డు అధ్యక్షులు పాకల మాల్యాద్రి, కంచర్ల సుబ్బారావు, తన్నీరు సుధాకర్, తిరువల్లూరి కష్ణమాచారి, కొచ్చర్ల వెంకటేశ్వర్లు, వీర రాఘవులు, తన్నీరు మేఘనాథ్, నాయకులు చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు, గోచిపాతల మోషే, షేక్ రఫీ, వడ్డేళ్ల రవిచంద్ర, కూనం నరేంద్ర, రాయపాటి శ్రీనివాసరావు ఉన్నారు.



రెస్టారెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు :పట్టణంలోని పామూరు రోడ్డు టర్నింగ్ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన క్వాలిటీ ఫుడ్ కోర్ట్ (ఫిష్ ఆంధ్ర) రెస్టారెంట్‌ను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటుచేసిన ఫుడ్ కోర్ట్‌ను రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించారు. వ్యాపారం విజయ వంతంగా సాగాలని ఎంఎల్ఎ ఆకాంక్షించారు.ప్రొప్రైటర్ దండే రమేష్ గారు, సూర్య బార్ అండ్ రెస్టారెంట్ అధినేత పిడికిడి వెంకటేశ్వర్లు గారు, ఆదిత్య రెస్టారెంట్ అధినేత మద్రిపూడి శ్రీనివాస్ రావు గారు, సురేష్ రెడ్డి చికెన్ సెంటర్స్ అధినేత సన్నారెడ్డి సురేష్ రెడ్డి గారు, కొడాలి కోటేశ్వరరావు, తోకల కొండయ్య గారు, జాజుల కోటేశ్వరావు, ఆవుల మాధవ, కుమ్మరి బ్రహ్మయ్య ఉన్నారు.



మాతృభాషపై మక్కువ పెంచుకోవాలి

ప్రజాశక్తి-కందుకూరు : మాతృభాషపై మక్కువ పెంచుకోవాలని పలువురు పేర్కొన్నారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తెలుగు మాట్లాడడం, రాయడం నేర్చుకోవాలని, అది ఇంటి నుంచే ఆరంభం కావాలని, అమ్మానాన్నలను మమ్మీ డాడీ అని పిలిచే సంస్కతిని విడనాడి,చక్కటి తెలుగు మాట్లాడడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు మాట్లాడుతూ విద్యార్థులందరూ మాతృభాష పట్ల మక్కువ చూపించాలన్నారు. కళాశాల ఐ క్యు ఎ సి కో-ఆర్డినేటర్ ఆంగ్ల అధ్యాపకులైన డాక్టర్ పి. రాజగోపాల్ బాబు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె సుజాత, ఉర్దూ అధ్యాపకులు డాక్టర్ మహమ్మద్ మహబూబ్, హిందీ అధ్యాపకులు, డి రాఘవరావు మాట్లాడారు. తెలుగు విశిష్టను వివరించారు. ఈ సందర్భాఆన్ని పురస్కరించుకొని విద్యార్థుల చేత తెలుగు భాషను ప్రేమిస్తామని తెలుగు భాషా పరిరక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు.

మందగించిన 'మామిడి' పూత

దిగుబడిపై రైతులు ఆందోళన - మరో వైపు వైరస్ తెగులు బెడద



ప్రజాశక్తి -గుడ్లూరు

మండలంలో విస్తారంగా సాగులో ఉన్న మామిడి తోటల్లో ప్రతి ఏటా నవంబర్ నుంచి జనవరి లోపు మామిడి వస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరి నెల మరో వారంలో పూర్తి కావస్తున్నా పూత మెరుగ్గా రాలేదు. పూత రాకముందే మామిడి కాపుని కొనుగోలు చేసిన కౌలు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో సుమారు 4 వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగవుతుండగా సగానికి పైగా తోటలను కౌలు రైతులు అడ్వాన్సులు చెల్లించి కాపు కొనుగోలు చేశారు. పూత సరిగ్గా రాకపోవడం వల్ల దిగుబడులు గణనీయంగా తగ్గే అవకాశాలు ఉన్నాయని కవులు రైతులు ఆందోళన చెందుతున్నారు. వచ్చిన పూతకు వైరస్ తెగులు సోకవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. త్రిప్స్ వైరస్ తెగులు నివారణకు ఎన్ని మందులు పిచికారి చేసిన ఫలితం లేదని మామిడి తోటలో కొనుగోలు రైతులు కాపులూరి బసవయ్య డేగ సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. లక్షలు పోసి కాపు కొనుగోలు చేసిన కవులు రైతులకి మామిడి తోటలు కలవరపెడుతున్నాయి. గుడ్లూరు మామిడి కాయలకి మంచి గిరాకీ ఉండడంతో పూత రాకముందే కాపు కొనుగోలు చేశారు. ఇప్పుడు పూత మందగించడం, తెగుళ్ల సోకటంతో ఈ ఏడాది నష్టాలు చూసే అవకాశం కనిపిస్తున్నట్టు మామిడి సాగు రైతులు ఆందోలన చెందుతున్నారు. గుడ్లూరు మండలంలో బంగినపల్లి చెరుకు రసాలు, బెంగుళూరు పునారస రకాలు సాగులో ఉన్నాయి. ఉద్యానవన శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో బయట మార్కెట్లో దొరికే పురుగు మందులను తెగుళ్ల నివారణకు పిచికారి చేయాల్సి వస్తుందని రైతులు తెలిపారు. సంబంధిత అధికారులు వచ్చి తోటలను పరి శీలించి తెలుగు నివారణకు సూచనలు చేయాలని కోరుతున్నారు.

ఓటు నమోదుపై అవగాహన

-నెల్లూరు :ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్పెషల్ క్యాంపులో భాగంగా బుధవారం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఓటు నమోదు- ఓటు వినియోగం పై అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథి హాజరైన ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ డి. పుల్లయ్య మాట్లాడుతూ ఓటు హక్కు పైన ప్రజాస్వామ్యం వ్యవస్థ పైన ప్రజలకు విద్యా ర్థులకు అవగాహన కలిగించే విధంగా తమ కళాశాల ఎన్.ఎస్. ఎస్ .విద్యార్థులు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుం దన్నారు. అందులో భాగంగా ఎస్‌విఈఈపి -24 ఆధ్వర్యంలో ప్రతి పౌరుడు ఓటరుగా నమోదు చేస ుకోవడానికి నైతిక పద్ధతిలో వారు ఓటు వేయడానికి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.పుల్లయ్య ,ప్రోగ్రాం ఆఫీసర్ వర్మ ,శివ, ఎస్‌విఈఈపి బి.ఎల్. ఓ.2024 సూపర్వైజర్ అబ్దుల్ రహీం, పి.శ్రీనివాసులు బి. కెజియ,బిందు మాధవి, ప్రసాద్ ,శివకుమార్ మొదలగువారు పాల్గొన్నారు



విలువలతో కూడిన విద్య నేర్పాలి

ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని ఓగూరు సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం బధవారం ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ జి రామారావు పదో తరగతి పరీక్షలు గురించి విద్యార్థులకు అవ గాహన కల్పించారు. మంచి మార్కులు సాధిం చాలని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధి రోహించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష సామగ్రిని అందజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రసాద రావు, ప్రధానోపాధ్యాయులు బాబూరావు , ఉపాధ్యాయు పాల్గొన్నారు.



విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు :జగనన్న విలేజ్ క్లీనిక్స్ అందుబాటులోకి రానున్నాయని, ఈ నేపథ్యంలో ఆయా క్లీనిక్స్‌కు అవసరమైన విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ చీఫ్ మేనేజర్ (ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్) కె.గురవయ్య ఆదేశించారు. బుధవారం నగరంలోని విద్యుత్తు భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పలు ప్రాంతాలల్లో వీధి దీపాలు పగటిపూట వెలుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసర్ ఈనెలాఖరి లోపల స్ట్రీట్ లైట్స్ కు థర్డ్ వైరు ఉందా లేదా ఆన్ అండ్ ఆఫ్ స్విచ్లు కరెక్ట్ గా ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.విజయన్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్ రెడ్డి ,విజయ్ కుమార్ రెడ్డి ,ప్రసన్నకుమార్, బెనర్జీ ,జనార్ధన్ , పరందామయ్య, నరేంద్ర రెడ్డి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సురేష్ బాబు,అశోక్,భాను నాయక్ పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్ పాల్పడే

విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నెల్లూరు :మాస్ కాపీయింగ్ జరుగుతోన్న విద్యాసంస్థలపై చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మెండా.శ్రీహర్ష డిమాండ్ చేశారు. జిల్లాలోని డిగ్రీ కళాశాలల్లో ఓపెన్ డిగ్రీ పరీక్షలు రాస్తున్న విద్యా సంస్థలలో మాస్ కాపీయింగ్ జరుగుతుందన్నారు. నిజంగా చదువుకొని పరీక్షలకు హాజరైన విద్యార్థులు మాస్ కాపీయింగ్ వల్ల ఫెయిల్ అయి మనస్థాపానికి గురయ్యే పరిస్థితి ఉందన్నారు. వెంటనే ఉన్నత అధికారులు కలుగజేసుకొని మాస్ కాపీ జరగకుండా అప్రమత్తంగా పరీక్షలు జరిగేలా చూడాలన్నారు. మాస్ కాపీయింగ్ జరుగుతున్న విద్యాసం స్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి -గుడ్లూరు :రానున్న వేసవిలో మండలంలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని ఎంపిడిఒ సుబ్బారావు అధికారులు, సర్పంచులకు సూచించారు. స్థానిక ఎంపిపి అధ్యక్షతన మండల పరిషత్తు కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ ఏడాది వర్షపాతం గణనీయంగా తగ్గటం వల్ల భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదముందని, మందస్తు ప్రణా ళికతో నీటి వనరులు తెలుసుకోవాలని ఎఒ రవికుమార్ తెలిపారు. ఉపాధి పథకం ద్వారా నీరు నిలవ చేసుకునేందుకు వీలుగా కుంటలు కందకాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులు ఈ క్రాప్, ఈకెవైసి విధిగా చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. మండలానికి జూనియర్ కాలేజీ మంజూరైనప్పటికీ ఎక్కడా ప్రారంభం కాలేదని పలువురు సర్పంచులు ఎంఇఒ దృష్టికి తీసుకెళ్లారు. నాడు -నేడు పథకం కింద మరమ్మతులు చేసిన పాఠశాలలకు బిల్లులు మంజూరు కాలేదని ప్రజా ప్రతినిధులు తెలిపారు. పాజెర్లలో గిరిజన ఆశ్రమం పాఠశాలకు సంబంధించి మరుగుదొడ్లు ప్రహరీ గోడ లేనందున బాలికలు అవస్థలు పడుతున్నారని సర్పంచ్ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలో ఉన్న 29 అంగన్‌వాడీ కేంద్రాలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు ఒక్కో కేంద్రా నికి రూ. 1,60,000 నగదు మంజూరైనట్లు సిడిపిఒ విజయ్ కుమారి తెలిపారు. ఎఈ రాజశేఖర్ పి ఆర్ జె ఎమ్ ఐ ఎల్ విద్యుత్ శాఖ ఏఇ శ్రీనివాసులు సర్పంచులు ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-ఉలవపాడు :మండలంలోని భీమవవరం వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల్ని దోచుకుంటున్న ఈ దుర్మార్గపు పాలన మాకొద్దని, అభివృద్ధి చేసే తెలుగుదేశం పరిపాలనే కావాలని, అందు కోసమే వైసిపికి గుడ్ బై చెప్పామని, కొత్తగా పార్టీలో చేరిన వారు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో నాగేశ్వరావుకి గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు జాజుల రవి, యూనిట్ ఇంచార్జ్ గణపతిరాజు, స్థానిక నాయకులు చిరుతోటి శ్రీనివాసరావు, జనసేన నాయకులు కేసవరపు లక్ష్మణ్ ఉన్నారు.



టిడిపిలో చేరిన వారితో ఇంటూరి నాగేశ్వరరావు

హరిత హోటల్ పనులు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆర్ అండ్ బి, హరిత టూరిజం హోటల్ ఆధునీకరణ పనులను వేగవం తం చేయాలని కలెక్టర్ ఎం హరి నారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఆర్ అండ్ బి అతిథి గృహం, టూరిజం హరిత హోటల్లో మరమ్మత్తులు, ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఆయన వెంట డిఆర్వో ఎస్. లవన్న, ఎస్. ఇ గంగాధర్, డి ఎఫ్ ఓ చంద్రశేఖర్, టూరిజం డిఎం, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పద్యాల పోటీలు

ప్రజాశక్తి-నెల్లూరు :కొండాయపాళెంలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో బుధ వారం అంతర్జాతీయ మాతభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యా ర్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ పద్యాల పోటీల్లో 5వ తరగతి విద్యార్థిని శ్రుతి 30 పద్యాల చెప్పి ప్రథమ బహుమతి, రెండు మూడు స్థానాల్లో సంజన, కుసుమ ప్రియ నిలిచారు. పాఠశాల ప్రధానో పాధ్యాయుడు ఎం.భాస్కర్ రావు బహుమతులు అందజేసి మాట్లాడు తూ ఇంగ్లీష్ మోజులో అమ్మ భాషను మరవొద్దు, మనిషి జీవితంలో మొదట నేర్చుకునే భాష మాతభాష. తల్లి ఒడే బిడ్డకు తొలి బడి అని అన్నారు.ఉపాధ్యాయులు హరీష్, రాశి విద్యార్థులు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు అర్బన్ సచివాలయం -4 సంతోష నగర్ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఎంఎల్ఎ మహిధరరెడ్డి పర్యవేక్షణలో కందుకూరు అర్బన్ పరిధిలోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ వైద్యులు, ఆర్థోపెడిక్ వైద్యులు,కంటి వైద్యులు, చిన్న పిల్లల వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అవసరమైన అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు మున్సిపల్ కమిషనర్ కె.వి.కష్ణారెడ్డి, మేనేజర్ చంద్రమోహన్, జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, సచివాలయం అడ్మిన్ జ్యోతి, హెల్త్ ఇన్స్పెక్టర్ బషీర్, సూపర్ వైజర్ యస్.ఎ.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహార కిట్లు పలువరును ఆకర్షించాయి.



బాలికల తరలింపుపై కేసు నమోదు

ప్రజాశక్తి -గుడ్లూరు :నాలుగు చక్రాల వాహనంలో బాలికలను కందుకూరు వైపు తరలిస్తున్న కొంతమందిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల వివరాల మేరకు కోలాట దళానికి చెందిన కొంత మంది నాలుగు చక్రవాల వాహనంలో పదిమంది బాలికలను కందుకూరు వైపు తీసుకెళ్తున్నారు. గమనించిన పోలీసులు వాహనాన్ని గుడ్లూరులో అదుపులోకి తీసుకున్నారు. వాహనానికి సంబం ధించి ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేశారు. వాహనంలో ప్రయా ణిస్తున్న బాలికలను ఆ వాహనం నుంచి దించి సురక్షితమైన వాహనంలో గమ్యస్థానాలకు చేర్పించినట్లు ఎస్ఐ బి లక్ష్మణ్‌రావు తెలిపారు. కాగా ఈ ఉదంతంపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.





మాట్లాడుతున్న జెవివి నాయకులు

జెవివి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-కావలి

స్థానిక పట్టణంలోని రెడ్‌క్రాస్ భవనంలో కావలి పట్టణ జన విజ్ఞానం వేదిక ఆధ్వర్యంలో అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ జె.వి.వి. గౌరవ అధ్యక్షులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైంటిఫిక్ టెంపర్‌ను పెంపొందించడానికి గత వారం రోజులుగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, సందేశాత్మక పాటలు, నృత్యాలు, క్విజ్ పోటీలు నిర్వహించామన్నారు. బుధవారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలియజేశారు. అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో జూనియర్ విభాగం నుండి 20 స్కూల్స్, సీనియర్ విభాగం నుండి 20 స్కూల్స్ మొత్తం విద్యార్థులు 130 మంది పాల్గొన్నారని, విద్యార్థుల్లో మూఢ నమ్మకాలను పారద్రోలి, శాస్త్రీయ ఆలోచనను పెంపొందించడానికి ఈ సైన్స్ వారోత్సవాలు దోహదం చేస్తాయన్నారు. ఫలితాలను 23వ తేదీ సంబంధిత పాఠశాలలకు పంపిస్తామని తెలియజేశారు. ఫిబ్రవరి 28వ తేదీ సాయంత్రం 3గంటల నుండి జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతి ప్రదానం చేస్తారని, అందరూ తప్పక హాజరుకావాలని తెలియజేశారు. కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు కె.హరినారపరెడ్డి, సంయుక్త కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా, రామ్మూర్తి రిటైర్డ్ డైట్ లెక్చరర్, కార్యవర్గ సభ్యులు సి.కల్లయ్య, కె.జాన్, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



కాకర్ల సురేష్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్న ఉపాధ్యాయులు


టాయిలెట్స్ నిర్మాణానికి 'కాకర్ల' విరాళం

ప్రజాశక్తి-ఉదయగిరి : వింజమూరు మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో బాలికల టాయిలెట్స్ నిర్మాణానికి బుధవారం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు టిడిపి నియోజకవర్గ నాయకులు కాకర్ల సురేష్ భారీ విరాళం అందజేశారు. టాయిలెట్స్ నిర్మాణ కోసం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాలబాలికల ట్రస్ట్ అధినేత నియోజకవర్గ టిడిపి నాయకులు కాకర్ల సురేష్ కోరగా వెంటనే స్పందించి, ట్రస్ట్ ప్రతినిధుల చేతుల మీదుగా లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. అనంతరం పాఠశాల తరఫున ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌కు బాల బాలికలు, ఉపాధ్యాయులు, ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, సందెపోగు మహేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, ట్రస్ట్ ప్రతినిధులు మస్తాన్, మధురెడ్డి, మస్తాన్‌రెడ్డి, రోశయ్య పాల్గొన్నారు.

సరస్వతి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ప్రజాశక్తి-కోవూరు : పట్టణంలోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా సుమారు రూ.4 లక్షల వ్యయంతో సరస్వతి విగ్రహ మందిరం ఏర్పాటుకు ట్రస్టు చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వారి సోదరుడు పచ్చిపాల మల్లికార్జునరెడ్డిలు స్థల పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఏ ప్రాంతంలో అయితే విగ్రహం ఏర్పాటుకు అనువుగా ఉంటుందో ఆ ప్రాంతాన్ని వారు పరిశీలన చేపట్టారు. ఈ నెల 24వ తేదీ విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన పూజా కార్యక్రమం నిర్వహించేలా ఈ సందర్భంగా వారు చర్చించుకున్నారు. విగ్రహాన్ని కూడా ఆళ్లగడ్డ నుంచి తీసుకొచ్చేలా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, పిఆర్‌కెఆర్ గ్రూప్ సభ్యులు శేఖరస్వామి, జగదీష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



ప్రజాశక్తి-ఉదయగిరి : కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రాష్ట్రంలో పత్రికా స్వేచ్ఛను కాపాడి నిందితులను కఠినంగా శిక్షించాలని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెడ్పి మాజీ చైర్మన్ పి చెంచల బాబు యాదవ్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాక్షసపాలన సాగిస్తుందని ఇందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికలపై పత్రికా విలేకరులపై విచ్చలవిడిగా జరుగుతున్న దాడులు నిన్నటి రోజున రాప్తాడులో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై హేయమైన దాడి చేసి మరోక ముందే కర్నూల్‌లో ఎంఎల్ఏ కాటసాని రాంభూపాల్ రెడ్డి అనుచరులు ఈనాడు కార్యాలయంపై దాడి చేసి ఈనాడు విలేకర్లపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి తీరని మచ్చని ధ్వజమెత్తారు. పత్రికా స్వేచ్ఛను అడ్డగిస్తూ రౌడీయిజం చేసే దాడులను టిడిపి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.



ప్రజాశక్తి-కావలి : జర్నలిస్టులపై, పత్రికల కార్యాలయాలపై దాడులు ప్రజాస్వామ్యంలో ప్రమాదకరమని టిడిపి కావలి ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి ఖండించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్‌పై వైసిపి గుండాలు దాడి చేసి కొట్టడం అమానుషమన్నారు. కర్నూలులో ఈనాడు కార్యాలయంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాడి హేయమైన చర్య అన్నారు. నిజాలు రాస్తే పత్రికా కార్యాలయాలపై దాడి చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. పత్రికా కార్యాలయాలపైన, జర్నలిస్టుల పైన దాడులు చేయడం వైసిపి పాలనలో నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. రాజ్యాంగ విలువలను కాలరాస్తూ స్వయం ప్రతిపత్తి కలిగిన మీడియా సంస్థలు, పత్రికా విలేకరులపై పనికట్టుకొని దాడులు చేస్తున్న వ్యక్తులను, వారిని ప్రోత్సాహిస్తున్న తెరవెనుక శక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ అండతోనే దాడులు జరుగుతున్నాయని, అందుకు ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్తారని కావ్య క్రిష్ణారెడ్డి పేర్కొన్నారు.



తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలలేస్తున్న ఉపాధ్యాయులు

ఘనంగా మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-మర్రిపాడు

మాతృభాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని రక్షించుకోవడం ద్వారా జీవవైవిధ్యాన్ని కాపాడుకోగలమని ఇస్కార్ధి గ్రంథ భాండాగారి డి.నారాయణరావు అన్నారు. 24వ మాతృభాషా దినోత్సవం సందర్భంగా బుధవారం ఆయన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, చిలకపాడు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి తెలుగు తల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాతృభాష ఔన్నత్యాన్ని, ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. 2000 సంవత్సరం ఫిబ్రవరి 21నుండి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, బంగ్లాదేశ్ యువకులు తమ మాతృభాష కోసం ప్రాణాలర్పించినందుకు గుర్తుగా మాతృభాషా దినోత్సవాన్ని చేసుకుంటారని గుర్తు చేశారు. కస్తూర్బాగాంధీ విద్యార్థినులకు వక్తృత్వ, పద్య పఠనం పోటీలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కెజిబివి ప్రధానోపాధ్యాయిని లక్ష్మీదేవి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్నికల ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

త్వరలో జరగనున్న అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని కలెక్టర్ ఎం.హరినారాయణన్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి ఈవిఎంలను భద్రపరచడం, ఈవిఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల కోసం ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాల లోని గదులను కలెక్టర్ పరిశీలించారు. నిబంధనలకు అనుగుణంగా కళాశాలలో అనువుగా ఉండే గదులను ఈవిఎంల భద్రత, స్ట్రాంగ్ రూముల కోసం ఎంపిక చేయాలన్నారు. అనంతరం ఆత్మకూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయం కోసం మున్సిపాలిటీ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అభ్యర్థులు వేచి ఉండే హాలు గదులను పరిశీలించారు. తొలుత ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్నికల అధికారుల



ఆత్మకూరులో ఆర్‌డిఒ సూచనలిస్తున్న కలెక్టర్

శిక్షణ కోసం గదులను పరిశీలించారు. ఆత్మకూరు తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థలో ఉండటంతో మరొక భవనంలోకి మార్చాలని తహశీల్దార్‌కు సూచించారు. కలెక్టర్‌వెంట ఆత్మకూరు రిటర్నింగ్ అధికారి మధులత, కమిషనర్ ఫజులుల్లా, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : నియోజకవర్గానికి ఎన్నికల ప్రక్రియ నిర్వహణ కోసం గంగవరంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలను, కోవూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఒ కార్యాలయాలను కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సందర్శించారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కోసం అవసరమైన గదులను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం వెంకటేశ్వరపురం సమీపంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, ఈవిఎంల స్ట్రాంగ్ రూముల కోసం గదులను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు చేశారు. కోవూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయం ఏర్పాటుకు కోవూరు తహశీల్దార్ కార్యాలయంను నామినేషన్ల స్క్రూటీని కోసం ఎంపిడిఒ సమావేశపు హాల్‌ను కలెక్టర్ పరిశీలించారు.అనువుగా ఉండే భవనాలను ఎంపిక చేసుకోవాల న్నారు.కలెక్టర్ వెంట రిటర్నింగ్ అధికారి ఆదర్శ రాజేంద్రన్, ఇఆర్‌ఒ ఎం.శ్రీనివాసులు, తహశీల్దార్ విజయశ్రీ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎసిబి వలలో కొండాపురం ఎస్ఐ

ప్రజాశక్తి-కొండాపురం

కొండాపురం ఎస్ఐ లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఎసిబి డిఎస్‌పి యు వి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు.. గరిమినపెంట పంచాయతీకి చెందిన కుక్కపల్లి శ్రీనివాసులు అనే వ్యక్తిపై గతంలో అట్రాసిటీకేసు, భార్యను వేధిస్తున్నాడన్న కేసులు ఉన్నాయని, వాటిని డిఎస్‌పితో మాట్లాడి అరెస్టు చేయకుండా స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తానని, తనకు రూ.30వేలు ఇవ్వమని డిమాండ్ చేశారన్నారు. అయితే అతను, అతని స్నేహితుడు విజయ్ అంత ఇవ్వలేమని రూ.25వేలు ఇచ్చేందుకు ఒప్పందం చేసుకున్నారని తెలిపిన నేపథ్యంలో తమను సంప్రదించి, బృందంతో దాడులు జరిపించాలని బాధితులు కోరారు. ఈ దాడుల్లో ఎస్ఐ రూ.25 వేల నగదును పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న ఓ మహిళకు ఇవ్వమని చెప్పాడన్నారు. వాళ్లు ఆ నగదును ఆమెకు ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమె వద్ద ఉన్న నగలను స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలో పెట్రోల్ బంక్ నుండి మేనేజర్ ద్వారా ఆయన అకౌంటుకు రూ.5లక్షలు ట్రాన్సాక్షన్ జరిగినట్లు ఆధారాలతో రుజువైందని తెలిపారు. ఎస్ఐను అరెస్టు చేసి ఎసిబి కోర్టులో హాజరు పరుస్తామన్నారు. ఈ దాడుల్లో నలుగురు సిఐలు, ఇద్దరు ఎస్ఐలతోపాటు మొత్తం 29మంది ఎసిబి అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు అట్టలు పంపిణీ చేస్తాం..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్, పదోతరగతి చదువుతున్న విద్యార్థినులకు ఆత్మకూర్ బిఎస్ఆర్ హాస్పిటల్ డాక్టర్ షకీలా శుక్రవారం రాసుకునే ప్యాడ్స్‌ను అందజేస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీదేవి తెలిపారు. గురువారం, శుక్రవారం సరస్వతి పూజ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. విలేకరులతో మాట్లాడుతూ రానున్న పరీక్షలలో విద్యార్థులకు అవసరమైన ప్యాడ్స్ అందించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల అవసర నిమిత్తం అనేక బహుమతులను డాక్టర్ గతంలో వితరణగా ఇచ్చారన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ

మహోన్నత వ్యక్తి 'ఎంజిఆర్'

- ఆత్మకూరులో ఘన నివాళులర్పించిన వైసిపి నేతలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మహోన్నతమైన వ్యక్తి మచ్చలేని నాయకుడుగా పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నారని, వైసిపి పట్టణ అధ్యక్షులు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, ఆత్మకూరు జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. బుధవారం గౌతమ్ రెడ్డి రెండో వర్ధంతి సందర్భంగా మున్సిపల్ బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణ మాట్లాడుతూ గిరిజన మహిళగా వలంటీర్‌గా నిర్వహిస్తున్న తనను మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని కట్టబెట్టిన మహోన్నత వ్యక్తి గౌతమ్ రెడ్డి అని ఆమె కొనియాడారు. వైస్ చైర్మన్ సర్దార్ మాట్లాడుతూ గౌతమ్‌రెడ్డి ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, నాయకులు కొండ వెంకటేశ్వర్లు, నోటి వినయ్‌కుమార్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వలంటీర్లకు సత్కారం

ప్రజాశక్తి-విడవలూరు



వలంటీర్లను సత్కరించిన ఎంఎల్ఏ నల్లపరెడ్డి

వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఎంపిడిఒ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని వలంటీర్లకు అవార్డులను అందించి, ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఎంఎల్ఏ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

నూతన విధానంలో బోధన సాగాలి


ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులకు కోవూరు మండలం, ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో స్పోర్ట్స్, కాంప్లెక్స్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఫిజికల్ డైరెక్టర్లు మాట్లాడుతూ వ్యాయామ రంగంలో వస్తున్న నూతన మార్పులకు అనుగుణంగా విద్యార్థులకు ఆరోగ్య విద్య, వ్యాయామ విద్యపై నూతన విధానంలో బోధించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడంలో వ్యాయామ ఉపాధ్యాయులదే కీలకపాత్ర అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక దశ నుంచే విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని గుర్తించి భవిష్యత్తులో వారు మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తగు సలహాలు, సూచనలు ఈ సందర్భంగా అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించి వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గౌతమ్‌రెడ్డికి ఘన నివాళులు

ప్రజాశక్తి-ఉదయగిరి

మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో బుధవారం దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి 2వ వర్ధంతికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొని మేకపాటి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేకపాటి గౌతమ్ రెడ్డి మన మధ్య లేకపోయినా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే వ్యక్తి అని తెలిపారు. సంగం బ్యారేజి, ఉదయగిరి వ్యవసాయ కళాశాలకు మేకపాటి గౌతమ్‌రెడ్డి పేరు పెట్టడం ద్వారా సిఎం జగన్ మోహనరెడ్డికి గౌతమ్‌పై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. ఉదయగిరి మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కలాశాలను యూనివర్శిటీగా మారుస్తామ న్నారు. వెనుకబడిన యువతను వ్యవసాయ శాస్త్రవేత్తలుగా తయారవ్వడానికి ఇది దోహదపడు తుందన్నారు తాను, మేకపాటి రాజమోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి,



గౌతమ్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి కాకాణి

రాజగోపాల్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలో అన్ని స్థానాలను కైవసం చేసుకొని మళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని చేసుకుంటామన్నారు. ముందుగా గౌతమ్‌రెడ్డి శృతి వనం నిర్మాణం భూమిపూజ కుటుంబ సభ్యులతో నిర్వహించారు. మాడుగుల నాగఫణిశర్మ వ్యాఖ్యానంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమానికి ఉదయగిరి, ఆత్మకూరు రెండు నియోజకవర్గ ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో మహిళలు నాయకులు పాల్గొన్నారు.

గౌతమ్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి

ప్రజాశక్తి-ఉదయగిరి

ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాలలో గౌతమన్న చేయాలనుకున్న ప్రతి అభివృద్ధిని చేసి ఈ ప్రాంతాలను అభివద్ధి చేస్తామని ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మృతి చెంది రెండో ఏడాది కావడంతో ఉదయగిరిలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ ప్రాంగణంలో గౌతమ్ రెడ్డిని స్మరించుకుంటూ స్మృతి చిహ్నాన్ని నిర్మించే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేకపాటి గౌతమ్‌రెడ్డి తండ్రి మాజీ పార్లమెంటు సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి, వీరి సోదరుడు ఉదయగిరి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, గౌతమ్ రెడ్డి సతీమణి శ్రీకీర్తి, ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మేకపాటి విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ తమ సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి తాను మంత్రిగా ఉన్న సమయంలో మెట్ట ప్రాంతమైన ఉదయగిరి ఇంజనీరింగ్ కాలేజీని ప్రభుత్వానికి అందజేసి ఇక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ నెలకొల్పేందుకు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని తెలిపారు. అంతలోనే అకాల మరణం చెందడంతో తమ తండ్రి మేకపాటి రాజమోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి యూనివర్సిటీ గురించి తెలపడం ముఖ్యమంత్రి వెంటనే అంగీకరించడంతో ఇక్కడ అగ్రికల్చర్ యూనివర్సిటీ స్థాపించేందుకు ఏర్పాట్లు ప్రారంభమయ్యాయన్నారు. ఈ ప్రాంతాన్ని మేకపాటి గౌతమ్ రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా వారి గుర్తుగా ఇక్కడ వారి విగ్రహంతో పాటు ఒక మెమోరియల్, ఉద్యానవనాన్ని ఏర్పాటు చేసేందుకు దానితోపాటు ఇక్కడ వారు ఎప్పుడూ యోగా ఉండే ఆసక్తితో మెడిటేషన్ యోగా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని విక్రమ్ రెడ్డి తెలిపారు. ఈ కేంద్రంలో ఇక్కడి విద్యార్థులు సిబ్బందితోపాటు ఉదయగిరి వాసులు కూడా వాకింగ్, యోగాసనాలు చేస్తూ వారి



పార్కు నిర్మాణానికి శంకస్థాపన చేస్తున్న దృశ్యం

ఆరోగ్యపరమైన చక్కని వాతావరణం కల్పిస్తామని తెలిపారు. ఆత్మకూరు ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్కును అభివద్ధి చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

ప్రజాశక్తి-సంగం : బ్యారేజీ వద్ద స్థానిక వైసిపి నాయకులు దివంగత నేత మేకపాటి గౌతమ్‌రెడ్డి రెండో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గౌతమ్ రెడ్డికి ఘనంగా జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ గౌతమ్‌రెడ్డి మంత్రిగా యువతకు మరెన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేకూర్చే సమయంలో ఆయన హఠాన్మరణంతో మృతి చెందడం చాలా భాధకరమని తెలిపారు. గౌతమ్‌రెడ్డి ఆశయ సాధన కోసం ఆత్మకూరు నియోజకవర్గ ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి సారథ్యంలో ముందుకు నడుచుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ శంకర్‌రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు, వైసిపి బిసి నాయకులు రావుల ప్రసాద్ గౌడ్, గృహ సారథుల మండల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, పట్టాభి రామిరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ వేణు, మహేష్, శివ, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

14నుంచి పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో 2024 సంవత్సరం పంటకు సంబంధించిన పొగాకు కొనుగోళ్లు మార్చి 14నుండి ప్రారంభమవుతాయని వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ తెలియ జేశారు. ఆయన మాట్లాడుతూ బుధవారం గుంటూరు పొగాకు బోర్డు రైతు భవన్‌లో పొగాకు బోర్డు చైర్మన్ యశ్వంత్ కుమార్, బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు, వైస్ చైర్మన్ వాసుబాబు బోర్డు మెంబర్స్, వ్యాపార సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులతో సమావేశం జరిగిందన్నారు. అంతర్జాతీయ మార్కెట్ డిమాండ్, భారతీయ పొగాకు సంఘం, పొగాకు తయారీదారులు ఎగుమతి దారులు, రైతులందరి అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకొని పొగాకు కొనుగోలు ప్రారంభ తేదీని ప్రకటించారని తెలిపారు. పొగాకు రైతులు పండించిన పంటకు తగిన మార్కెట్ ధర కల్పించడానికి వేలం కేంద్రాలలో బోర్డు అధికారులు తమవంతు సహాయ సహకారాలు అందిస్తారని, దేశ ఆర్థిక నిర్మాణంలో పొగాకు పంట ఎగుమతులు పాత్ర ఎక్కువగా ఉందని బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అన్నారని తెలియజేశారు.

బైక్‌ను ఢీకొన్న లారీ

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు - ముంబై జాతీయ రహదారి చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఆర్‌టిసి డ్రైవర్ రజాక్ మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాల మేరకు.. ఆత్మకూరు మండలంలోని నారంపేట క్రాస్ రోడ్డు వద్ద రజాక్ వేప పుల్లల కోసం బైక్ ఆపి కోసుకున్నాడు. అనంతరం బైక్‌పై ముంబై రహదారిపైకి వచ్చాడు. రహదారిపై వెళ్లే లారీ అతనిని ఢీకొంది. దాంతో తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆత్మకూరులోని ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందారు. మండలంలోని బోయళ్లచిరివెళ్లకు చెందిన రజాక్ ఉదయగిరి ఆర్‌టిసి డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్ఐ ముత్యాలరావు తెలిపారు.

టిడిపిలో చేరికలు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం 5వ వార్డు పాతూరుకు చెందిన వైసిపి నాయకులు కాటా శ్రీనివాసులు రెడ్డి వైసిపిని వీడి బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కావలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్‌ఛార్జి కావ్య క్రిష్ణారెడ్డి కండువాను కప్పి ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పాతూరు నుండి చేరికలు ప్రారంభమయ్యాయని, ఇది ప్రారంభం మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం సాధించాలని పార్టీలో చేరుతున్న, తనవెంట నడుస్తూ తనకు సహకరిస్తున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీనిచ్చారు.

అరుణాచలంకు ప్రత్యేక సర్వీస్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పౌర్ణమి సందర్భంగా (కార్తీక సోమవారం) 23వ తేదీ ఉదయం 8 గంటలకు ఆత్మకూరు నుండి ప్రత్యేక సూపర్‌లగ్జరీ బస్సు (సర్వీస్ నెంబర్ 94320)ను ఏర్పాటు చేసినట్లు ఆత్మకూర్ డిపో మేనేజర్ కరీమున్నిసా ప్రకటన ద్వారా తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా రిజర్వేషన్స్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. టికెట్ ధర రాను పోను రూ.1400గా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అరుణాచలం వెళ్లే ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. సందర్శించు ప్రదేశాలు కాణిపాకం, సిరిపురం గోల్డెన్ టెంపుల్, అరుణాచలం, గిరిప్రదర్శనం, దర్శనం పూర్తి సమాచారం కోసం కింది ఫోన్ నెంబర్లను డిఎం9959225645, సిఐ 9966009395, డి వి సుబ్బయ్య కండక్టర్ 8555929504 సంప్రదించాలని తెలిపారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పటిష్టం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో అధికారులు అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాటుతో చేయాలని, డిఇఒ ఇవిజె రామారావు అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయంలో పదవ తరగతి మార్చి 2024 పబ్లిక్ పరీక్షలలో ముఖ్య కార్య నిర్వహణ అధికారులు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమంలో పరీక్షల నిర్వహణ నిబంధనలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ రామారావు మాట్లాడుతూ పరీక్షలకు విద్యార్థులు వచ్చేముందు బాలురను గేటు బయట స్కానింగ్ చేసి ఎలాంటి వస్తువులు లేకుండా పరీక్షా కేంద్రానికి పంపించాలని, అలాగే బాలికలను లోపల ఉన్న మొదటి గదిలో మహిళా పోలీసుల ద్వారా స్కానింగ్ చేసి పంపాలని సూచించారు. పరీక్షలకు ముందే పరీక్ష గదులలో ఎలాంటి స్లిప్పులు ఉండకూడదని ఒకవేళ ఉంటే వాటిని ముందుగానే తీసివేయాలని సూచించారు. పరీక్షలు రాసే సమయంలో ఏదైనా పొరపాటున స్లిప్పు ఉంటే విద్యార్థి రాసిన రాయికపోయినా ఇన్విజిలేటర్‌పై సస్పెండ్



మాట్లాడుతున్న డిఇఒ రామారావు

వేటు పడుతుందని హెచ్చరించారు. అందుకుగానూ పరీక్షలు రాసే సమయంలో పరీక్షా కేంద్రాలలో ఎలాంటి స్లిప్పులు వస్తువులు కానీ సెల్‌ఫోన్లు గానీ, జామెంట్రీ బాక్సులు గానీ ఉండకూడదని సూచించారు. పరీక్షల రాసే కిటికీల పక్కన గానీ సందుల్లో గాని ఎలాంటి కాగితాలు ఉండకూడదని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఇఒ రఘునాథ రెడ్డి, డిసిఇబి సెక్రెటరీ రామ్‌కుమార్ రెడ్డి, ఎంఇఒ నజీర్ బాషా, ఆత్మకూరు పేరారెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయుడు సోమవరపు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జీవవైవిధ్యం, సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఎంపిడిఒ మనోహర్‌రాజు అధ్యక్షతన జీవ వైవిధ్యం, సంరక్షణపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య మాట్లాడుతూ ప్రతినెలా 10వ తేదీ ప్రతి గ్రామంలో జీవవైవిధ్య కమిటీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, ప్రతి పంచాయతీకి రూ.9వేలు మంజూరయ్యాయని, వాటితో 7రకాల నోటు పుస్తకాలు, బీరువా, కుర్చీలు కొనుగోలు చేయాలని, ప్రతి పంచాయతీ ఆఫీసులో బయోడైవర్సిటీ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

26న కావలిలో మంద కృష్ణమాదిగ పర్యటన

ప్రజాశక్తి-కావలి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఫిబ్రవరి 26వ తేదీన కావలిలో పర్యటిస్తారని ఉమ్మడి నెల్లూరు జిల్లా 10 నియోజకవర్గాల నుండి మాదిగ సోదరులు, ఎంఆర్‌పిఎస్, ఎం.ఎస్.పి, ఎం.ఇ.ఎఫ్, ఎం.ఎం.ఎస్, విహెచ్‌పిఎస్ అనుబంధ సంస్థలు మండల గ్రామాలలోని మాదిగసోదరులు మహిళలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి సూరిపాక వాసుదేవరావుమాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని రైల్వే రోడ్డులోని స్థానిక జర్నలిస్టు క్లబ్‌లో ఎంఎస్‌పి నియోజక వర్గ అధ్యక్షులు అక్కిలగుంట ఏసు మాదిగ ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూరిపాక వాసుదేవరావు మాదిగ, సూరిపాక ఉదయ్ కృష్ణమాదిగ మాట్లాడుతూ దాదాపు 30 సంవత్సరాల నుండి ఎస్‌సి వర్గీకరణే లక్ష్యంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేస్తున్నారన్నారు. ఎస్‌సి వర్గీకరణ విషయంలో జరుగుతున్న పరిణామాలపై ఉద్యమ విధానాన్ని మరింత చేరువుగా మాదిగల వర్గీకరణ లక్ష్యం చేరువలో ఉందన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా 26వ తేదీన కావలిలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో భవిష్యత్



మాట్లాడుతున్న నాయకులు

కార్యచరణపై విస్తృత స్థాయి సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంద కృష్ణమాదిగ హాజరవుతారని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా సీనియర్ నాయకులు పందిటి అంబేద్కర్ మాదిగ, జిల్లా గౌరవ అధ్యక్షులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు చేవూరి కిరణ్ మాదిగ, మహిళా ఇన్‌ఛార్జి గేరా జానకి మాల, ఎంఆర్‌పిఎస్ జిల్లా నాయకులు గంగపట్ల సింహాద్రి, రాంమోహన్, దర్శిగుంట వాసు, నియోజకవర్గ అధ్యక్షులు ఐమూరి మహేష్‌మాదిగ, ఎంఎస్‌పి సీనియర్ నాయకులు యద్దనపూడి రమణయ్య, నియోజకవర్గ ఉపాధ్యక్షులు కత్తి శివయ్య, ఎంఆర్‌పిఎస్ నాయకులు బి.మనోహర్, మండల అధ్యక్షులు డి.వినోద్, ఏసుపోగు నవీన్, పి.రాజ్ కుమార్, మంద రసూల్, మంద అశోక్, శివ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఎసి బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విస్తరణాధికారి (ఇఒపిఆర్డి)గా బాధ్యతలు నిర్వహిస్తున్న నారాయణ రెడ్డికి ప్రభుత్వం ఫుల్ అడిషన్ ఛార్జ్ (ఎఫ్ఎసి) బాధ్యత లు అప్పగించింది. ఇక్కడ ఎంపీడీఓగా పని చేస్తున్న ప్రత్యూష రెడ్డి ఎన్నికల నేపథ్యంలో బదిలీ అయ్యారు. ఆ స్థానంలో ఇఒపిఆర్డి నారాయణ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. విధి నిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ అటు ఉన్నతాధికారులు, ఇటు ప్రజాప్రతినిధులు, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



92 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కావలి రూరల్: కావలి మండల పరిధిలోని ఆనెమడుగు గ్రామంలో, ముసునూరు గ్రామంలో బెల్టు షాపులపై సేబ్, ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 92 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సెబ్ సిఐ లక్ష్మణస్వామి మాట్లాడుతూ ఎక్సైజ్ ఎస్ఐ సత్యనారాయణతో కలిసి బుధవారం మండల పరిధిలోని ఆనేమడుగు, ముసునూరు గ్రామంలో బెల్టు షాపులు నిర్వహిస్తున్న ముక్కు సురేష్, మౌలాలి వద్ద నుండి 92మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా ఎక్సైజ్, సెబ్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మద్యం షాపుల్లో పనిచేసే సూపర్‌వైజర్‌లను పిలిచి వాళ్లకి ఎలక్షన్ కమిషన్ నిబంధనలు, గవర్నమెంట్ నిర్దేశించిన దాని ప్రకారం టైమింగ్స్, సేల్స్ పకడ్బందీగా జరపాలని అందుకు భిన్నంగా జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు సూచించారు. కార్యక్రమంలో సెబ్ ఎస్ఐ రాజశ్రీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపి బీద మస్తాన్‌రావు

రైల్వే అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బిట్రగుంట:

బిట్రగుంటను రైల్వే పరంగా అభివృద్ధి చేస్తామని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. తిప్పు సెంటర్ నుండి పంచాయతీ కార్యాలయం వరకు బైక్ ర్యాలీని నిర్వహించారు. బోగోలు పంచాయతీ కార్యాలయంలో కార్యకర్త లతో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యుడు బీదా మస్తాన్ రావు పాల్గొని మాట్లాడుతూ బిట్రగుంట రైల్వే పరంగా అభివృద్ధి కోల్పోయిందని, రైల్వే పరంగా అభివృద్ధి కోసం ప్రయత్నిస్తామని, బోగోలు మండలంలోని తన రాజకీయ జీవితం మొదలు అయిందని గల్లీ నుంచి ఢిల్లీ వరకు నన్ను తీసుకొని వెళ్లిన బోగోలు మండలం ప్రజానీకానికి రుణపడి ఉంటానని తెలిపారు. ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి గెలుపునకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ కొండూరి అనిల్, కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, జెడ్పిటిసి కీర్తన, మండల అధ్యక్షురాలు మేకల సుజాత, ఉపాధ్యక్షురాలు మద్దిబోయిన పద్మమ్మ, సర్పంచ్ పి.అనిత, రాయి వినోద్ యాదవ్, గండూరి శ్రీనివాసులు, సురేష్ గౌడ్, యువత అధ్యక్షులు మేకల శ్రీను, ఎంపిటిసి ఏకే సుందర్‌రాజ్, కుందుర్తి శీనివాసులు, తోటపల్లి సాగర్, ఆవుల డేవిడ్ పాల్, సాల్మన్ రాజ్, సురేష్, కృష్ణయ్య, ఎస్ఐ శేఖర్ బాబు, తోటపల్లి మురళి, జనార్దన్ రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రూ.12.13 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజి ఎన్ఆర్ ఈజిఎస్) కింద మండలంలో రూ.12.13 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. వెంకట్రా వు వెల్లడించారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో ఉ పాధి హామీ పథకంపై ప్రజా వేదిక జరిగింది. ఈ సందర్భంగా పిడి వెంక ట్రావ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఇప్పటి వరకు 99 శాతం అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. మరో శాతం పనుల్లో రికార్డుల నిర్వహణ లోపం కారణమని చెప్పారు. ప్రధానంగా సౌత్ఆములూరు ఉపాధి హామీ పనుల రికార్డుల లోపాల పై గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ను హెచ్చరించా రు. రికవరీ వసూలు చేయాల్సి వ స్తుందన్నారు. మల్లికార్జునపురంలో ఓ రైతు ఉపాధి హామీ పనుల ద్వా రా చేసిన కాలువను తన అవసరాల కోసం పూడ్చి వేసినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఆ రైతుకు నోటీసు జారీ చేయాలని సూచిం చారు. ప్రజా ప్రతినిధులు పాల్గొనకపోవడంతో ప్ర జావేదిక కార్యక్రమం కేవలం అధికారుల వేదికగా మారిందన్నారు. కార్యక్ర మంలో ఎంపీడీఓ కౌసల్య, ఏపీవో సిహెచ్ శ్రీహరి, క్వాలిటీ కంట్రోల్ అధి కారి వేణుగోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధికారి

టిడిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నెల్లూరు రూరల్ పరిధిలో వాడ వాడల నుంచి ప్రజలు భారీ ఎత్తున మద్దతు పలుకుతూ.. మీకు అండగా నిలబడి గెలిపించుకొని తీరుతామని ప్రజలు చెబుతున్నారని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజక వర్గానికి చెందిన వందలాది మంది కార్యకర్తలు యువ నాయకులూ బుట్టిరెడ్డి మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో లేని రోజుల్లో మేమందరం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీకి అండగా నిలబడతామని పెద్దఎత్తున వాడవాడల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చరిత్ర ఎరుగని మెజారి టీతో, భవిష్యత్తులో మళ్లీ రావాలన్నా కూడా రాని అతిపెద్ద మెజారిటీతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ విజయం సాధించబోతుం దన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి సాబీర్ ఖాన్, మహేష్ రెడ్డి, మహేష్ కుమార్, షేక్ షాహీద్, షేక్ షాను, షేక్ రషీద్, పి.మహ్మద్ రఫీ, షేక్ రషీద్ బాషా, షేక్ మస్తాన్, రాకేష్, రఫీ, షరీఫ్, బషీర్, ఎస్.డి. ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్రంలో అరాచక పాలన'

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీలపై దాడులు పెరిగిపోయాయని , సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి వచ్చిందని బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కప్పిర శ్రీనివాసులు పేర్కొన్నారు. నెల్లూరు టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలో 10 శాతం కూడా అభివద్ధి జరగలేదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి , నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్ ను సూటిగా ప్రశ్నించారు.గత ప్రభుత్వ హయాంలో నెల్లూరు నగరంలో పొంగూరు నారాయణ చేసిన అభివద్ధి ఎక్కడ చూసినా కనిపిస్తుందన్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన ఐదు సంవత్సరాల కాలంలో కనీసం 10శాతం కూడా అభివృ ద్ధికి నోచుకోలేదని అనిల్ కుమార్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కార్యక్ర మంలో కొండూరు పాలిశెట్టి, గంధం అంకయ్య, బాబు గౌడ్, జ్ఞానేంద్ర, నూర్ బాషా, సుభాన్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

పన్ను వసూళ్ల లక్ష్యాలను చేరుకోవాలి..

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

నగర పాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, కమర్షియల్ భవనాల, మంచినీటి, డ్రెయినేజీ పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ వికాస్ మర్మత్, సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, సచివాలయ అడ్మిన్, అమెనిటీ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో బుధవారం సమీక్ష సమావేశాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాలలో తక్కువ శాతం వసూళ్లు చేసిన కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అమెనిటీస్ కార్యదర్శులు మంచినీటి పన్నులను వసూళ్ల లక్ష్యాలను అందుకోవాలని, అపార్టుమెంట్లు, సినిమా హాళ్ల తదితర వాణిజ్య భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్ల ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల న్నారు. పన్ను వసూళ్ల కోసం త్వరలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో వసూళ్ల కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. నగర వ్యాప్తంగా ప్రతీ భవనాన్ని పన్ను పరిధిలోకి తీసుకొచ్చి, డిమాండ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో సచివాలయ అడ్మిన్ కార్యదర్శులకు రోజూవారి లక్ష్యాలను నిర్దేశించి కార్పొరేషన్ ఆదాయం పెంచేందుకు అధికారులంతా కృషి చేయాలన్నారు. సమీక్షా సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఇంజినీరింగ్ ఎస్ఇ సంపత్ కుమార్, రెవెన్యూ, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్

23న టిడిపి నియోజకవర్గస్థాయి సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి: టిడిపి నాయకులతో ఉదయగిరి నియోజవర్గ విస్తృతస్థాయి సమావేశం 23న జరుగునని టిడిపి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ 23వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని ఆల్ కేర్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకట రామారావు అధ్యక్షతన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామి రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చెంచలబాబు యాదవ్, పరిశీలకులు శ్రీ వికాస్ హరికృష్ణ పాల్గొంటారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి

విలేకరిపై దాడి అమానుషం

ప్రజాశక్తి నెల్లూరు సిటీ

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అరాచకం మొదలైందని.. సమాజం కోసం పాటుపడే విలేకరులపై దాడి చేయడం ప్రజాస్వామ్యం పైన దాడి చేయడమేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో మీడియా ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తోంధన్నారు.సమాజంలో వారికీ ఉండే గౌరవం గొప్పదనీ,పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా వారిని గౌరవిస్తామని అలాంటి వారిపై వరుస దాడులు భయాన్ని కల్గిస్తున్నాయన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య విలేకరులు వారధిగా పని చేస్తుంటారన్నారు.అలాంటి మీడియా ప్రతినిధులపై.. కార్యాలయాలపై వైసీపీ గుండాలూ దాడి చేయడం వారి పైశాచికనికి నిదర్శనమన్నరు.రాప్తాడు సభలో జగన్ ప్రసంగిస్తున్న సమయంలో ఒక ఫొటోగ్రాఫర్ పై దాడి జరిగిందనీ, కనీసం జగన్ ఆపే ప్రయత్నం చేయలేదని, పోలీసులు కూడా చూస్తూ ఉండిపోయారన్నారు. కొంచం కూడా కనికరం లేకుండా జగన్ గుండాలు దాడి చేశారని ఆ దశ్యాలు చూస్తుంటే చాలా బాధేసిందన్నారు. జర్నలిస్టులపై దాడిని సాక్షి మీడియా కూడా ఖండించాలన్నారు. కార్యక్రమంలో మామిడాల మధు, కపిర శ్రీనివాసులు, పిట్టి సత్య, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, తిరుమల నాయుడు తదితరులు పాల్గొన్నారు

ప్రజాశక్తి-బిట్రగుంట : జర్నలిస్ట్‌పై దాడి అమానుషమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి పేర్కొన్నారు. బుధవారం బోగోలు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి మాట్లాడుతూ అనంతపురం జిల్లా రాప్తాడులో వైసిపి సమావేశం జరుగుతుండగా రిపోర్టర్ ఫోటోలు తీస్తున్నాడని, అత్యంత దారుణంగా వైసిపి నాయకులు, కార్యకర్తలు తరిమి కొట్టడం కాలుతో చేత్తో తన్నడం అత్యంత నీచమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో సాదు ప్రసాద్, ఆత్మకూరి తేజ, బత్తిన ఆనందం, అంచిపాక రత్నం, రవి, ఆత్మకూరి మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలేస్తున్న దృశ్యం

ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-కావలి: స్థానిక వెంగళరావునగర్ శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సయ్యద్ హయ్యూల్ హయ్యూమ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాతృభాష ప్రాధాన్యతను కాపాడుకోవాల్సిన అవసరం గురించి తెలియజేశారు. తొలుత తెలుగుతల్లి చిత్రపటానికి పూలమాలవేసి వందనాలు తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు బి.శాంతకుమారి, బి.శర్వాణి, కె.ఎస్.అంజాద్ అలీ, షేక్.సాబిరాబేగమ్, ఎ.శ్రీలక్ష్మి, కె.విజయలక్ష్మి బి.సుమనా ఏ.వి.సుబ్బయ్య, వై.ఏసురత్నం, షేక్.మహబూబ్, మస్తాన్, కె.జయప్రకాష్, టి.కనకలక్ష్మి, జి.మారమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–కావలి : బి వి రత్నమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు విశ్రాంత లెక్చరర్ ఎం.వి.ఎన్.ప్రసాద రావు ఆధ్వర్యంలో కావలి ఇందిరానగర్‌లోని –సర్వేపల్లి రాధాకృష్ణ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య అధ్యక్షతన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, ప్రసాద్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా పలు పోటీలలో విజేతలకు బహుమతి ప్రదానం చేపట్టారు.